మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కేంద్ర బృందం



ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:** వైద్యులు ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య బృందం తమిళనాడుకు చెందిన డాక్టర్ కవిత, డాక్టర్ శక్తి మాళవిక అన్నారు. జనాభా పరిశోధన కేంద్రం బృందం సభ్యులు కవిత, కుమారి శక్తి మాళవికలు సోమవారం రాత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరిపడా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా రోగులకు అన్ని రకాల ఉచిత సేవలు సకాలంలో అందుతున్నాయా లేదా, ఎన్‌హెచ్‌ఎం నుంచి వచ్చే నిధులను సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా, నిత్యం ఆసుపత్రిలో రోగులకు అందించే సేవలను ఆన్‌లైన్‌లో పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నారా లేదా, ఆసుపత్రిలో ఉండే శిశువులకి జీరో డోస్ టీకాలు అందరికీ వేస్తున్నారా లేదా, మాతా శిశువుల మరణాలు ఏమైనా ఉన్నాయా, అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయా, రోగుల తాకిడికి సరిపడా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారిశుధ్య కార్మిక సిబ్బంది వున్నారా లేదా, అన్ని రకముల పరికరాలు మరియు మందులు అందుబాటులో ఉన్నాయా, డైట్ మెను, రక్త నిల్వకేంద్రం తదితర అంశాలను అన్ని శాఖల వారీగా తిరిగి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు యశోధబాయి, విష్ణు, శివ, స్వప్న మరియు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భీమానాయక్, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి శిరోమణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ బాలమణి, జాయ్ మెర్సీ, సునీత, ఫార్మసీస్ మైకేల్, కవిత, ల్యాబ్ టెక్నీషియన్స్ భారతి, రహీమ్, డిపిఓ రేనయ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



గ్రామ సభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 21 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఘణపురం మండలం ఉప్పర్ పల్లి, పెద్దమందడి మండల చీకరుచెట్టు తండా, ముందరి తండాలలో నిర్వహించిన గ్రామసభల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, లతో కలిసి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాలలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొని అర్హత గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తహశీల్దార్లు ,వ్యవసాయ అధికారులు ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

### మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి
### జమిస్తాపూర్ గ్రామసభకు కలెక్టర్ హాజరు
### సాగు యోగ్యం కాని 14.25 ఎకరాల గుర్తింపు



జమిస్తాపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 21 ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు గ్రామ/ వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మంగళవారం నుండి ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు ఉద్దేశించి ప్రారంభమైన గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆమె మహబూబ్‌నగర్ మండలం జమిస్తాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. గ్రామ సభ ప్రక్రియను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 16నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి వ్యవసాయ యోగ్యం కాని భూములు, రేషన్ కార్డుల వెరిఫికేషన్ నిర్వహించినట్లు తెలిపారు. రేషన్ కార్డులకు సంవత్సరం క్రితం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కుటుంబాల జాబితా గ్రామంలో 175 మంది, మీ సేవ ద్వారా రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేరికకు చేసుకున్న దరఖాస్తుల జాబితా, సామాజిక ఆర్థిక కుటుంబ సర్వేలో 17 కుటుంబాలు రేషన్ కార్డులు లేవని గుర్తించిన కుటుంబాలు జాబితా తయారు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలో చదివి వినిపించడం జరిగిందని, రేషన్ కార్డు లేని కుటుంబాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని పరిశీలించి తుది జాబితా రూపొందించి ప్రభుత్వ ఆదేశాల అనుసరించి అర్హులకు అందరికీ రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో వ్యవసాయ యోగ్యం కాని భూములు 14 ఎకరాల 25 గుంటలు గుర్తించినట్లు తెలిపారు. పౌల్ట్రీ ఫాంలు, వ్యవసాయంకు అనుకూలం కాని భూములు, ఫాం హౌస్‌లు ఉన్నట్లు తెలిపారు. ఈ భూముల ను రైతు భరోసా వర్తించదని, వ్యవసాయ యోగ్యమైన భూములకు పెంచిన రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు రూ. 12 వేల చొప్పున రెండు విడతలుగా ఒక్కొక్క విడత 6 వేల రూ.లు అందించనున్నట్లు తెలిపారు. 202324 సంవత్సరంలో 20 రోజుకు ఉపాధి పనులు చేసిన జాబ్ కార్డ్ కలిగిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలు గ్రామంలో 75 కుటుంబాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇండ్లకు వచ్చిన దరఖాస్తులు ఇందిరమ్మ ఆప్‌లో ప్రస్తుతం ఉన్న ఇల్లు, స్థలం, లబ్ధి దారుని ఫోటో తీసుకుని ఇంటి స్థలం ఉన్న 19, ఇంటి స్థలం లేని 286 కుటుంబాలు గుర్తించినట్లు తెలిపారు గ్రామ సభలలో ఆయా జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభలలో తిరిగి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ వెల్లడించారు. గతంలో దరఖాస్తులు ఇచ్చి, జాబితాలో పేర్లు రానివారు ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వవచ్చని ఆమె స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పునరుద్ఘాటించారు. ఆయా పథకాలకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లను సంప్రదించవచ్చని తెలిపారు. సభలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఎం.పి.డి. ఓ, మండల, గ్రామ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

- సంక్షేమ పథకాలలో రాజకీయలొద్దు
- సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- త్వరలో డబులు బెడ్ రూం ఇళ్ల పంపిణీ..
- నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు, అదనంగా మరో 1000 ఇల్లు

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:** గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మంగళవారం కల్వకుర్తి పట్టణంలో 1వ, 15 వార్డులలో ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించారు. ప్రజా పాలన వార్డు సభలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. త్వరలో ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకి 12,000 చొప్పున రెండు విడుతలుగా రూ.6వేల చొప్పున అందజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుట్టలకు, వెంచర్లకు రైతుబంధు అందజేసి అప్పనంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగానికి చేశారని ఆయన దుయ్యబట్టారు. గత పదేళ్ళలో టీఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు గ్రామాల్లో, మునిసిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తామని ఎమ్మెల్యే సందర్భంగా పేర్కొన్నారు. గత పాలకులు 7.5 లక్షల కోట్ల అప్పు చేశారని పేర్కొంటూ ప్రజాధనం దుర్వినియోగం కావడం వల్ల సంక్షేమ పథకాలు కుంటు పడ్డాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి గతంలో నిర్మించిన డబులు బెడ్ రూం ఇండ్లు త్వరలో పంపిణీ చేస్తామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తాను ప్రత్యేకంగా మంత్రులను కలిసి అదనంగా మరో 1000 ఇండ్లు మంజూరు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి మరిన్ని మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. మండలంలో 59,054 ఎకరాల భూమికి ఇందిరమ్మ రైతు బరోసా వచ్చిందన్నారు. గత పాలనలో 7 వేల ఎకరాలకు అప్పనంగా రైతు బంధు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయంలో సంక్షేమ పథకాలు అందరికీ అందలేదనీ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని -మిగతా4లో..

## అర్హులను, అనర్హులను గుర్తించేందుకు గ్రామసభలు

### - దరఖాస్తుల సమగ్ర పరిశీలన
### - ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఉప్పునుంతల, జనవరి 21 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు తెలిపారు. అచ్చంపేట మున్సిపాలిటీలోని 7వ వార్డు, ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రవేశ పెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్హులను, అనర్హులను గుర్తించేందుకు గ్రామసభ నిర్వహిస్తున్నారని చెప్పారు. రేషన్ కార్డుకు సంబంధించి గతంలో దరఖాస్తు చేయనివారు గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా పథకం ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యంతో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి గ్రామ సభ ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు. అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించామని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేలు చొప్పున పెట్టుబడి సహాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో రూ.12 వేలను అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసిన వ్యవసాయ కూలీల కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, డిపిఓ రాంమోహన్‌రావు, అచ్చంపేట ఆర్డీఓ మాధవి, మండల స్పెషల్ ఆఫీసర్ చందులాల్, ఉప్పునుంతల తహసిల్దార్ ప్రమీల, స్పెషల్ ఆఫీసర్ రమేష్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

### 39 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత
### 160 మంది గురుకుల విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే డా. కూచకుళ్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:** ప్రజా పాలనలో నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఆయాగ్రామాలకు చెందిన 39మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఇంటర్ చదువుతున్న 160 మంది విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేశారు. గత నెలలో నూతన డైట్ ప్రారంభించేందుకు పాఠశాలకు వెళ్ళిన ఎమ్మెల్యేను కొందరు విద్యార్థులు బెంచీలు, గ్రీన్ బోర్డ్స్, స్టడీ చైర్స్ కావాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా సీఎం ఆదేశాలు జారీ చేసి మొదట బిజినేపల్లి గురుకుల పాఠశాలకు స్టడీచైర్స్, 16 గ్రీన్‌బోర్డులను పంపిణీ చేయించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం వెనకడుగు వేయదని, విద్యార్థులు కూడా మెరుగైన ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. స్టడీ చైర్స్, గ్రీన్ బోర్డులు అందజేసిన ఎమ్మెల్యేకు ప్రిన్సిపాల్ సుమతి. విద్యార్థులు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మస్కూరి శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు తిరుపతయ్య, అవంతి, రాంచందర్, గోవిందు నాయక్, మాజీ ఎంపీటీసీలు చంద్రగౌడ్, వంగ రామన్ గౌడ్, కె.తిరుపతయ్య, దారెడ్డి హనుమంత్ రెడ్డి, రాగి మదుసూదన్ రెడ్డి, తిరుపతయ్య గౌడ్, నగేష్, కత్తె ఈశ్వర్, రమేష్, కృష్ణనాయక్, ఖలీల్, శ్రీనివాస్ గౌడ్, బాలపేరు, హరీష్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి, వీరేందర్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ : జిల్లా కలెక్టర్ సంతోష్



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి జనవరి 21 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ స్పష్టం చేశారు. ధరూర్ మండల కేంద్రంలోని మన్నాపురం గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలలో జిల్లా కలెక్టర్ స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని, పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు ఉపాధి హామీ పథకం క్రింద కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరిగినది. ఆయా పథకాల కింద ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈనెల 26తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ సంతోష్ ప్రజలకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్లవరకు ఉచిత విద్యుత్తు, రెండు లక్షల రూపాయల రుణమాఫీతో పాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. మరో నాలుగు పథకాలైన రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో కృషి చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా అధికారులు మీ గ్రామానికి రావడం జరిగింది, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని ఇంకా దరఖాస్తు చేసుకొని వారు గ్రామ సభలో ఈరోజు సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకుంటే పది రోజులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ప్రత్యేక అధికారిని షకీలా భాను, ఎంపీడీఓ మంజుల, తహశీల్దార్ వెంకట్రావు, వ్యవసాయశాఖ అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయి : కలెక్టర్ సిక్తా పట్నాయక్



ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణ పేట్ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26నుంచి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇం డ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయని, ఎవరూ ఆందోళన చెం దవద్దని, ఇదో నిరంతర ప్రక్రియని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి తెలిపారు. ప్రభు త్వ ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని ఏడో వార్డు అశోక్‌నగర్ లో ప్రజా ప్రభుత్వ ప్రజాపాలన వార్డు సభను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మందుగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేసే నాలుగు పథకాల కోసం తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో పేపర్, డెస్క్ వర్క్ పూర్తి చేసి వార్డు, గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో నిర్వహించిన వార్డు / గ్రామ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, ఆయా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించడం జరిగిందని ఈ 26 నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కొత్త పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తు చేయని వారు మున్సిపల్ వార్డులు/ గ్రామాలలో నాలుగు రోజులపాటు నిర్వహించే వార్డు/ గ్రామ సభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నాలుగు రోజుల తర్వాత కూడా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. అర్హత ప్రకారం రేషన్ కార్డులు వస్తాయని, అలాగే సొంత స్థలాలు ఉన్న వారితోపాటు, స్థలాలు లేని వారినీ సర్వే చేసి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా ఫోటోలు తీసుకోవడం జరిగిందని, పరిశీలన కూడా చేశామని, వన్ బై వన్ సెలక్షన్ చేస్తారని ఆమె తెలిపారు. ఇక ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు వర్తిస్తుందని, భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని భూభారతి రికార్డుల ప్రకారం ఇస్తారన్నారు. సభలలో అభ్యంతరాలు కూడా ఇవ్వవచ్చన్నారు. పాత దరఖాస్తులను కూడా ఎమ్మెల్యే కు అందజేయవచ్చని, ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు నుంచి సభను ప్రారంభించడం, ఈ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వార్డు పరిధిలో పార్కు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ సునీత ను కలెక్టర్ ఆదేశించారు.

## ఆకస్మికంగా గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే



గ్రామసభలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**నవాబుపేట, జనవరి21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు నిన్న పలు గ్రామాల్లో నిర్వహించిన రేకుల చౌడపూర్ గ్రామంలో గ్రామసభకు జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్హుల గుర్తింపు కోసం చేపట్టిన సభలో కూర్చుని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని వెల్లడించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు అనేవి నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదుకు అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆయా పథకాలు అర్హులైన వారికి అందుతాయని, ఎంపిక పారదర్శకంగా చేపడతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల అధికారులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాక

**ఆత్మకూరు జనవరి 21 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆత్మకూర్ కు రానున్నట్లుగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహమతుల్లా పట్టణ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు వేరువేరుగా ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూర్ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు గత మూడు నెలలుగా మొత్తం నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఇటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి అటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో తక్షణమే స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు ఆత్మకూరు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డయాలసిస్ బాధితులు సుదూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడం పట్ల చాలా ఇబ్బందిగా కుగురయ్యే వారిని ప్రస్తుతం ఆత్మకూరులో ఏర్పాటు చేయనున్న డయాలసిస్ కేంద్రము బాధితులకు బాసటగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు అనంతరం వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రివర్యులు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించినట్లుగా వారు వివరించారు.

## ఆర్యవైశ్య జిల్లా అధ్యక్ష,
## కోశాధికారులకు సన్మానం చేసిన గుంత మౌనిక



నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

**పెబ్బేరు జనవరి 21 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ఇటుకూరు బిచ్చయ్య శెట్టి, జిల్లా కోశాధికారి బుస్స రమేష్‌లను మంగళవారం కొత్తకోట ఆర్యవైశ్య సంఘం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కొత్తకోట మాజీ ఎంపీపీ జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు గుంత మౌనిక ఆధ్వర్యంలో దాదాపు 30 మంది మహిళలు వీరిని శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య శెట్టి, రమేష్‌లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. జిల్లాలో పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉచితంగా వసతి కల్పించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని దీనికి జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ ముఖ్యంగా మహిళలు సహకరించాలని కోరారు. వసతి గృహాల ఏర్పాటుకు వైశ్యులు ఆర్థికంగా సహకరించాలని కోరారు. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి సంఘంలో చురుకైన పాత్ర పోషించేవారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి సంఘంలో పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు. సంఘంలో గ్రూపులు విడనాడి అందరూ ఏకతాటిపై రావాలని విజ్ఞప్తి చేశారు. పూర్తిస్థాయి కమిటీతో వచ్చే నెలలో ప్రమాణ స్వీకారం ఉంటుందని వారు తెలిపారు. సంఘంలో ఆర్యవైశ్య మహిళలు కూడా ముందుండి కార్యక్రమాలు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు, స్థానికులు ప్రసన్నలక్ష్మి, స్నేహ, రాధిక, స్వప్న, శ్రీలత, కవిత, సంధ్య, లక్ష్మి, జ్యోతి, శంకర్, విజయ్‌కుమార్, అశోక్, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్
## చారిటబుల్ ట్రస్ట్ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణీ

**మల్దకల్ జనవరి 21 ప్రభాతవార్త :** హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం మంగళవారం మల్దకల్ మండల కేంద్రములోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి సురేష్ అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సతీ మణి ,బండ్ల జ్యోతి హాజరై 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ వారు గద్వాల తాలూకాలోని పదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన మెటీరియల్ తయారుచేసి 3000 మందికి అందివ్వడం అనేది చాలా గొప్ప విషయం అని, ఈ సందర్భంగా హెల్పింగ్ ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థులు ఈ మెటీరియల్‌ను ఉపయోగించుకుని వచ్చే మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీ ర్ణతశాతం పెంచి గద్వాల తాలూకాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నసింహారెడ్డి మా ట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలో చదువుకునే పదో తరగతి విద్యా ర్థులకు మా ట్రస్ట్ తరపున ఉచితంగా మెటీరియల్ ను తయారు చేసి అందజేయడం జరుగుతుంది. ఇకముందు కూడా పేద విద్యార్థులకు మాస్ ట్రస్ట్ తం ఫున ఇదే విధమైన సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ప్రభుత్వ పా ఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు మెటీరియల్ అందజేయడం చాలా మంచి నిర్ణయం, సమా జంలో చాలామందికి డబ్బులు ఉంటాయి కానీ సహాయం చేసే వారు కొందరే ఉంటారని ఆయన తెలిపారు. ఈ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ,బంగ్లా జ్యోతి ,ట్రస్ట్ వ్యవస్థా పకులు సీమల రత్నసింహా రెడ్డి, ఆర్ దేవేంద్రా రెడ్డి, వెంకటేష్, ఎంఈఓ సురేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### గ్రామసభలో మండల అధికారులు



గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

**నవాబుపేట, జనవరి21 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. కూచూరులో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో మండల అధికారులు పాల్గొన్నారు. ఈనెల 21 మంగళవారం నుండి 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా కల్పించారు. ఇందిరమ్మ భరోసా కింద ఉపాధిహామీ పథకంలో నమోదు చేయబడి 2023,24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తు సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధారించమని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులు స్వీకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండలం ఎంపీడీవో జయరాం నాయక్ కూచూరు గ్రామ స్పెషల్ ఆఫీసర్ మధు, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి అగ్రికల్చర్ ఏ ఈ శంకరమ్మ ఎనర్జీ ఈఎస్ టిఏ ముజీబ్ ఐకెపిసిసి రామాంజనేయులు గ్రామ ప్రజాప్రతినిధులు వీరబోచారి, సర్దార్, గడ్డపు వెంకటయ్య, బైండ్ల రాములు సంతోష్ సురేష్ పిట్టల రవి గడ్డపు వెంకటయ్య సామెల్ శేఖర్ అనుక్, చిట్టె రాజు, మరియు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల్ని కల్పించండి

- ▸▸ ఆధార్ అప్‌డేట్‌తో పాటు అపార్‌ను తక్షణం పూర్తిచేయండి
- ▸▸ భూత్పూర్ ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎంలతో మండల విద్యాధికారిణి ఉషారాణి



సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎం,కరస్పాండెంట్లకు సూచనలిస్తున్న ఎంఈఓ ఉషారాణి

**భూత్పూర్, జనవరి 21,ప్రభాతవార్త :** విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎం, కరస్పాండెంట్లకు భూత్పూర్ మండల విద్యాధికారిణి ఉషారాణి సూచించారు. మంగళవారం భూత్పూర్‌లోని ఎమ్మార్సీ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎం, కరస్పాండెంట్లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎంఈఓ ఉషారాణి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో మంచినీటి సరఫరా, మూత్రశాలలు, కాంపౌండ్ తదితర మౌలిక సదుపాయాల కల్పనలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆధార్ అప్‌డేట్‌తో పాటు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ వివరాలను తక్షణం పూర్తిచేయాలని ఎంఈఓ ఉషారాణి ఆదేశించారు. అపార్‌ను అప్‌డేట్ చేయడంలో ఎలాంటి అను మానాలు, ఇబ్బంధులు తలెత్తితే వెంటనే తమ కార్యాలయంలో సమస్యల్ని, ఇబ్బంధుల్ని నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐ ఇంతియాజ్, సీఆర్‌పీలు ఇక్రమ్, ఠాగూర్, నాగేంద్రంలతో పాటు వి క్రాంతికుమార్(న్యూ ఎరా టాలెంట్ హైస్కూల్), గొడుగు వెంకటయ్య, చాముండేశ్వరి(ఠాగూర్ మెమోరియల్ స్కూల్), సత్యనారాయణ(సాహితీ కాన్సెప్ట్ స్కూల్), సురేందం గౌడ్(దయానంద విద్యామందిర్), కృష్ణమోహన్(సన్‌రైజ్‌గ్లోబల్ స్కూల్), శ్రీనివాసులు(శ్రీసరస్వతీ విద్యా మందిర్), సత్యం(బాదం సరోజినిదేవి పాఠశాల), సరోజ(కేజీబీవీ)లతో పాటు పలు పాఠశాలల హెచ్‌ఎం, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

**ఎంఈఓకు సన్మానం**

మండలానికి నూతనంగా ఎంఈఓగా పదవీ బాధ్యలు చేపట్టిన ఉషారాణిని మండలంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు శాలువలు, పూలమాలలతో ఎమ్మార్సీ భవన్‌లో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో వి క్రాంతికుమార్(న్యూ ఎరా టాలెంట్ హైస్కూల్), గొడుగు వెంకటయ్య, చాముండేశ్వరి(ఠాగూర్ మెమోరియల్ స్కూల్), సత్యనారాయణ(సాహితీ కాన్సెప్ట్ స్కూల్), సురేందర్‌గౌడ్(దయానంద విద్యామందిర్), కృష్ణమోహన్(సన్‌రైజ్‌గ్లోబల్ స్కూల్), శ్రీనివాసులు(శ్రీసరస్వతీ విద్యా మందిర్), సత్యం(బాదం సరోజినిదేవి పాఠశాల), సరోజ(కేజీబీవీ)లతో పాటు పలు పాఠశాలల హెచ్‌ఎం, కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఎంఈఓ ఉషారాణి మాట్లా డుతూ పాఠశాలల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎం, కరస్పాండెంట్లకు సూచించారు.

# లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేలా చూడండి

**బాలానగర్ మండలం పెద్దాయపల్లి, గుండేడ్ గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**బాలనగర్, జనవరి21 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని పెద్దయపల్లి గుండేడ్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రజాపాలన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక వివరాల సేకరణ గురించి ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామ సభలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజా పాలనలో ఉన్న లబ్ధిదారుల జాబితా తుది జాబితా కాదని, గ్రామసభల ద్వారా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి తీర్మానం చేసిన జాబితా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి పంపిస్తారని గుర్తు చేశారు. మిగతా లబ్ధిదారులు మా పేరు లేదని ఆందోళన చెందకుండా గ్రామసభల ద్వారా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల ప్రజా పాలన సంక్షేమ పథకాలకు ఈనెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గత ప్రభుత్వ పరిపాలనలో ఎన్నికల అప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టారని విమర్శించారు. సంక్షేమ పథకాల ఎంపికలో కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఎక్కడ కూడా అవినీతి జరగకుండా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రజా పాలన సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం ద్వారా పెద్దాయపల్లి గ్రామానికి 5 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. నేను పెద్దాయపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు 50 లక్షల నిధులు బ్రిడ్జి నిర్మాణాల కొరకు 10 కోట్ల నిధులు మంజూరు చేయించానని అన్నారు. గ్రామ సభల నిర్వహణలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. గ్రామ సభల్లో అధికారులు లబ్ధిదారులను చేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పారు.

# ప్రజాపాలన గ్రామ సభల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

**అధికారులకు జిల్లా కలెక్టర్ సంతోష్ అదేషాలు**



గ్రామ సభలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, జనవరి 21 ప్రభాతవార్త :** ప్రజాపాలన గ్రామ సభల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా జాగ్రత్తలు తీసుకుని, ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఇటిక్యాల మండలం వేముల గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభల్లో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, లబ్ధిదారుల ప్రాథమిక జాబితాను చదివి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాల అమలుకు సంబంధించిన అన్ని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి అవి సక్రమంగా నిర్వహించబడుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ప్రతి రిజిస్టర్లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా సమాచారం పూర్తి స్పష్టంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల్లో తీసుకున్న అభ్యంతరాలు, సర్వేలో మిస్ అయిన వారి దరఖాస్తులను స్వీకరించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామ సభ ప్రక్రియలో ఎలాంటి లోపం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా డేటా ఎంట్రీ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన కలెక్టర్, అర్హులందరికీ పథకాల లబ్ధి చేరేలా ప్రత్యేక అధికారులను నియమించామని, గ్రామ సభలు ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రధాన వేదికగా ఉంటాయని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని, జాబితాలో పేరు లేకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీఓ జుబేర్ మోహినుద్దీన్, ఎ.ఈ.ఓ, పంచాయితీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్‌కు చేరిన ముదిరాజ్ చైతన్య యాత్రా బస్సు



భూత్పూర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ముదిరాజ్ సంఘాల నాయకులు

**భూత్పూర్, జనవరి 21,ప్రభాతవార్త :** ముదిరాజులను బీసీ డి గ్రూపు నుంచి బీసీ ఎలోకి చేర్చాలని, పండుగ సాయన్న జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ముదిరాజులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలని, ముదిరాజ్‌లంతే ఒక్కటేనన్న భావన అందరిలో కలగాలనే సదుద్దేశ్యంతో ఈ నెల 19న ఆరంభమైన 21 మంగళవారం భూత్పూర్ పట్టణ కేంద్రానికి చేరుకుంది. భూత్పూర్‌కు చేరుకున్న చైతన్యయాత్రాబస్సు నాయకులకు భూత్పూర్ ముదిరాజ్ సోదరులు, మత్స్యకారులు ఘనస్వాగతంపలికారు. ఈ నెల 19న మెదక్ నుంచి ఆరంభమైన బస్సు యాత్ర రంగారెడ్డి మీదుగా మహబూబ్‌నగర్, జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ వరకు సాగుతుంది. ముదిరాజ్ నాయకుడు డాక్టర్ శివరామచంద్ర ముదిరాజ్ నేతృత్వంలో సాగిన ఈ బస్సు యాత్రలో ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు. భూత్పూర్‌లో ముదిరాజ్ చైతన్య యాత్ర బస్సు నిర్వహకులకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఘన స్వాగతం పలికారు. మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు గొడుగు వెంకటరాజు ముదిరాజ్, కాంగ్రెస్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు ముదిరాజ్, అనుప అంజనేయులు ముదిరాజ్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకుడు, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటయ్య ముదిరాజ్‌తో పాటు బీజేపీకి చెందిన గంగాపూర్ రవీందర్ ముదిరాజ్, చీపుర్ల భీంరాజ్ ముదిరాజ్‌లతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పులగుర్ల మల్లేష్ ముదిరాజ్, బోల వెంకట్రాములు ముదిరాజ్, ఎంకంపల్లి మల్లేష్ ముదిరాజ్, ముత్యాల నర్సింహులు ముదిరాజ్, తరుణ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అందిస్తాం..

**ఆర్థిక కష్టాలు ఉన్న హామీలను నెరవేరుస్తున్నాం : గ్రామ సభలోని లబ్ధిదారుల ఎంపిక దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి**



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**చిన్నచింతకుంట, జనవరి21 ప్రభాతవార్త:** ప్రజాపాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని లాల్ కోట గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ గ్రామసభల ద్వారానే అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అలాంటి ఆర్థిక కష్టాలు ఉన్న ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేస్తున్నామన్నారు. గత పాలకుల వల్ల పాలమూరు జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటూ ఆయన సారథ్యంలో పాలమూరు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలోని ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, సబ్సిడీపై రూ.500లకే సిలిండర్ అందిస్తున్నామని అలాగే మిగతా వాటిని అందించేందుకు అర్హులను గుర్తిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా గత ప్రభుత్వం అందించలేదని ఇప్పుడు ప్రజా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను అందిస్తూ ఈ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ. 12 వేలు, రియల్ ఎస్టేట్, గుట్టలుగా ఉన్న భూములను రైతు భరోసా నుంచి తొలగిస్తున్నామని అలాగే వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు రూ.12 వేలు అందించనున్నమన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కాలంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల్లోని నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 26న ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పథకాల కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు. మంగళవారం లాల్‌కోట, పల్లమర్రి, నెల్లికొండి, సీతారాంపేట, వడ్డేమాన్ గ్రామాలలో గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామ సభల ద్వారా నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను చేపట్టారు. ఈ పథకాలకు అర్హత ఉండి రానివారికి మరల దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఐఎఫ్ఓ సత్యనారాయణ, దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, తహసి ల్దార్ ఎల్లన్న, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంఈఓ మురళీకృష్ణ, ఏవో రాజేష్ కన్నా, ఏపీవో నవీన్ కుమార్, ఎంపిఓ అనిల్ కుమార్, నాయకులు ఎస్ వెంకటేష్, వట్టెం శివకుమార్, రంజిత్ రెడ్డి, కృష్ణయ్య, వెంకటేష్, అహ్మద్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైర్మన్ వెంకట్ రాములును సన్మానం

**జోగులాంబ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి**

**గద్వాల, జనవరి 21 ప్రభాతవార్త :** జమ్ములమ్మ ఆలయ నూతన చైర్మన్ వెంకట్ రాములుని జోగులాంబ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అలంపూర్ శ్రీశ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, జోగుల సరస్వతి రవి, విశ్వనాథరెడ్డి, జగన్ గౌడ్, అడ్డాకుల రాము, కురువ గోపాల్, నాగ శిరోమణి, శేఖర్ రెడ్డి, జగన్మోహన్ నాయుడు, అలంపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి సన్మానం చేశారు. ఈ ఆలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాల ఐఎన్టీయూసీ
## కార్యదర్శిగా బంగారి పర్వతాలు



**బిజినేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శిగా బంగారి పర్వతాలు నియమిస్తూ ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ జర్నల్ సెక్రటరీ, ఆర్.డి చంద్రశేఖర్, ఐఎన్టియుసి ఐఎల్ఓజి. సత్యజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఐఎన్టీయూసీ యూనియన్ ఎన్నికల్లోలో కీలక పాత్ర పోషించినందుకు తన సేవలను గుర్తించి జాతీయ అధ్యక్షులు డా, జి సంజీవ రెడ్డి, గుర్తించి రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనరల్ జనక్ ప్రసాద్ సహకారంతో ఐఎన్టీయూసీ ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ నియమించిన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో ఇచ్చినటువంటి పదవికి కాంగ్రెస్ పార్టీకి, ఐఎన్టియుసి యూనియన్, కార్మిక వర్గానికి ఎల్లవేళలా సేవ చేస్తామని నూతనంగా ఎన్నికైన బంగారు పర్వతాలు ఈ సందర్బంగా పేర్కొన్నారు.

## అర్హులందరికీ పథకాలు: మున్సిపల్ కమిషనర్



వార్డు సభలో మాట్లాడుతున్న కమిషనర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జనవరి 21, ప్రభాతవార్త:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు, ఇందిరమ్మ వార్డు కమిటీ సభ్యులు, నాయకులతో కలిసి వార్డుసభ సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారులను గుర్తించారు. ఈసమావేశంలో కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, జ్యోతి కృష్ణారెడ్డి, కోట్ల ప్రశాంత్ రెడ్డి, రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీలెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల, జనవరి 21 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల పట్టణం 27 వ వార్డ్ చెందిన వి.గీతకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ము ఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసీ లెటర్‌ను గద్వాల పట్టణం 27వ వార్డ్ చెందిన బి.నర్సింహులు కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్ ఓ సీ లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు వెంకటస్వామి, కిరణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన
## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్

**కృష్ణ, జనవరి 21 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని శ్రీ క్షీర లింగేశ్వరస్వామి జాతరకు నిధులు కేటాయించి ఎన్నడూ లేని విధంగా రోడ్లు, పరిశుభ్రత, పారిశుధ్యం, స్ట్రీట్‌లైట్లు, ద్వారం విద్యుతాలంకరణ చేయించి, బ్రహ్మోత్సవాలను అద్భుతంగా నిర్వహించేలా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూర్తి సహకారం అందిం చారని అన్నారు. ఊరు బయట నుండి బైపాస్ రోడ్డు వేయించి ఎన్నడూ లేని విధంగా, గత ప్రభుత్వంలో ఇలా ఏ ఎమ్మెల్యే కూడా చేయలేని రీతిలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించి, జాతరను అంగరంగా వైభవంగా జరిపిన మన మక్తల్ శాసనస భ్యులు డా. వాకిటి శ్రీహరికి సమస్త కృష్ణ గ్రామ ప్రజల తరపున యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబ్‌నగర్ మార్కెట్లోకి హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ కారు


ఎలక్ట్రిక్ కారును విడుదల చేస్తున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

**మహబూబ్‌నగర్, జనవరి21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్రెండ్ హ్యుందాయ్ కారు షోరూంలో మంగళవారం క్రెటా ఎలక్ట్రిక్ కారును డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ యం.కిషన్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పి.రఘు కుమార్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ట్రెండ్ హ్యుందాయ్ మార్కెటింగ్ డైరెక్టర్ గట్టు సిరిచందన రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సిరి చందనరెడ్డి మాట్లాడుతూ ఈ కారులో అధు నాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సరికొత్త 42 కె డబ్ల్యూ హెచ్, 51.4 కె డబ్ల్యూహెచ్ గల అల్టిమేట్ బ్యాటరీతో భద్రతా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకసారి ఛార్జింగ్ పెడితే 473 కిలోమీటర్ల మైలేజ్ వస్తుందని, బ్యాటరీ 10 శాతం నుంచి 80 శాతం వరకు 58 నిమిషాల్లో (50 కేడబ్లు), 39 నిమిషాల్లో (100 కేడబ్లు) డీసీ ఛార్జింగ్ అవుతుందన్నారు. కేవలం 7.9 సెకన్లలో సున్నా నుంచి 100 కిలోమీటర్ల వేగానికి చేరుకుంటుందని తెలిపారు. వీ2ఎల్ (వెహికల్ టులోడ్) ఫీచర్ బ్యాటరీతో పాటు సెల్ ఫోన్, ల్యాప్‌టాప్‌లను ఛార్జ్ చేసుకోవచ్చు అని చెప్పారు. 17 ఇంచ్ ఏరో అల్లాయ్ వీల్స్ లెవెల్2 అడాస, అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టమ్,70 ప్లస్ స్టాండర్డ్ సేఫ్టీ ఫ్యూచర్స్, కూల్డ్ స్టోరేజ్, సన్‌రూఫ్,డ్యూయల్ టోన్ రంగులలో లభిస్తుందని, ఈ కారు ప్రారంభ ధర రూ. 17.99 లక్షలనుండి 23.50లక్షల ధరతో లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ హర్షవర్ధన్‌రెడ్డి, సర్వీస్ మేనేజర్ మహమ్మద్ వసీం మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

## నేటి కప్పెట గ్రామసభకు ఆరోగ్యశాఖ మంత్రి రాక

**భూత్పూర్,జనవరి 21,ప్రభాతవార్త :** బుధవారం భూత్పూర్ మండలం కప్పెట గ్రామంలో జరిగే గ్రామసభకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరౌతారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.మంత్రితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి(జీఎంఆర్) ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొంటున్నారని కేసిరెడ్డి తెలిపారు. అనంతరం మంత్రి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిర్వహించే భూమి భూజలో పాల్గొంటారని పేర్కొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుంది

◆ నారాయణ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మద్దూర్, జనవరి 21 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఉమ్మడి మద్దూరు మండలం పరిధిలోని కొత్తపల్లి మండలం దుప్పట్ గట్ గ్రామంలో కొనసాగుతున్న గ్రామ సభను సందర్శించారు. గ్రామ సభలో గ్రామస్తులందరూ కిందనే కూర్చోవడంతో కలెక్టర్ సైతం కిందనే కూర్చొని గ్రామ సభలో నాలుగు కొత్త పథకాల లబ్దిదారుల జాబితాను ఆర్డీవో తో చదివి వినిపించారు. గ్రామంలో ఆయా పథకాల లబ్దిదారుల వివరాలను ఆర్డీవో జాబితా ద్వారా వెల్లడించారు. ఎవరూ కూడా అభ్యంతరాలను వ్యక్తం చేయలేదని ఆర్డీవో కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబితాలో పేర్లు రాని లేనివారు నిరాశ చెందవద్దని, అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని, ఈ రోజు, నాలుగు రోజులలో అయిపోలేదని, ఇదొక నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు. ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఈ నాలుగు కొత్త పథకాలను ఎంపిక చేసిన అర్హులకు అమలు చేస్తారని కలెక్టర్ తెలిపారు. కాగా సభలో చాలామంది పింఛన్లు,సదరం సర్టిఫికెట్ల కోసం కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ సదరం శిబిరం స్లాట్లను బుకింగ్ చేయించాలని, వైద్య పరీక్షలు చేసి వికలత్వ ధ్రువపత్రాల ను ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించారు.అయితే చాలా మందితో ఇంకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేరిటే ఆధార్‌కార్డులు, ఇతర ధృవీకరణ పత్రాలు ఉన్నాయని గ్రామ యువకులు కలెక్టర్‌కు వివరించగా వాటి స్థానంలో తెలంగాణ ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను తీసుకోవాలని, ఈవిషయంలో ఆంధ్రప్రదేశ్ పేరిట కార్డులున్న వారి లిస్టు పరిశీలించి, వాటి స్థానంలో తెలంగాణ ప్రభుత్వంచే జారీ చేయబడిన పత్రాలను మంజూరు చేయించాలని తహసిల్దార్‌కు ఆమె సూచించారు.కొంతమంది మహిళలు తమకు జాబ్ కార్డులు లేవని మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ గ్రామ సభలో కొత్తపల్లి తహసిల్దార్ జయ రాములు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

**నారాయణ పేట్ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు ఇబ్బందులు పాటిస్తే ప్రమాదాలు నివారించడం సులభమని ట్రాఫిక్ పోలీసులు నరేష్ రాజు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించి ట్రాఫిక్ నియమాలు కేవలం వాహనదారులకే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడికి అవసరమని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు ఉన్నాయి వాహనదారులకే పరిమితం అన్నది అపోహ మాత్రమే. తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దలు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. ఇది వ్యక్తిగత భద్రతకే కాకుండా కుటుంబ రక్షణకు ముఖ్యమైనది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, కారులో సీటు బెల్టులు ఉపయోగించాలి. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడకూడదు. ప్రతి ఒక్కరూ సైకిల్ నడిపేటప్పుడు, స్కూల్‌కి, మార్కెట్‌కి వెళ్ళేటప్పుడు, నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, కేవలం ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులె కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతతోనే రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. రోడ్లను సురక్షితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలి. ముందుచూపు, జాగ్రత్తలు, క్రమశిక్షణతో రోడ్డు భద్రతను మెరుగుపరచవచ్చుఅని అన్నారు.ఈకార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు నరేష్, రాజు, ఆంజనేయులు,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## 23న గద్వాలలో నిరుద్యోగులకు జాబ్ మేళా

**గద్వాల జనవరి 21 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు హైదరాబాద్, గద్వాలలోని కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుటకు జిల్లా ఉపాధికల్పనా శాఖ ఈనెల 23న ఉదయం 11.00గంటలకు బిసిస్టడి సర్కిల్, గద్వాల నందు జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొను నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉండి విద్యార్హత ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ ఎలక్ట్రీషియన్ డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండవలెను. జాబ్ మేలాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం హైదరాబాద్, కర్నూల్, గద్వాల్ జిల్లాల నందు ప్రథం ఫౌండేషన్, వినూత్న ఫర్టిలైజర్స్, దివ్యశ్రీ గ్రూప్ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని ఆమెతెలిపారు. నిరుద్యోగయువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డా॥ ప్రియాంక తెలియజేశారు.

## భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ముమ్మరంగా సభలు


పోతులమడుగు గ్రామసభకు హాజరైన ఎంపిడీఓ,ఎంఈఓ గ్రామ ప్రజలు ఇతర శాఖల అధికారులు

**భూత్పూర్,జనవరి 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో ప్రభుత్వంచే సంక్షేమ ఫలాలు పొందేందుకు ప్రజలు, సామాన్యులు చేసుకున్న అభ్యర్థనల మేరకు అర్హులైన వారికి గ్రామ,పట్టణ సభలలో అందిరి ఏకాభిప్రాయం మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహిస్తున్న పట్టణ,గ్రామసభల తొలిరోజు పట్టణ,రూరల్ ప్రాంతాల నుంచి భారీ స్పందన కన్పించింది.పట్టణ కూడళ్లు, గ్రామాల్లో గ్రామ పంచాయతీలలో నిర్వహించిన సభలకు ప్రభుత్వం అర్హులైనవారికి మంజూరు చేసిన జాబితాను చదివి వినిపించారు.భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గోవార్డు ఎస్సీకాలనీలో నిర్వహించిన సభకుస్థానిక కౌన్సిలర్ నాగమ్మతో పాటుపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్‌తో పాటునాయకులు గడ్డం యాదయ్య,గడ్డం ఎల్లప్ప,మున్సిపల్ మేనేజర్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగాభూత్పూర్ పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ రేషన్‌కార్డుల జారీ,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియని,అర్హులుగా ఉండి ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో పేర్లులేని వారుమళ్లీ ధరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ అధికారులు పరిశీలించిఅర్హులైనవారిక రేషన్‌కార్డులు,ఇళ్లు మంజూరు చేస్తారని చెప్పారు.నాల్గోవార్డులో దరఖాస్తు చేసుకున్నఅర్హులైనవారికి ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవతో కాంగ్రెస్ ప్రభుత్వం 122రేషన్‌కార్డులు, 129ఇళ్లు మంజూరు చేసిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తెలిపారు.

**పోతులమడుగులో:** భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె్రపభాకర్‌చారి పాల్గొని ప్రభుత్వ ఆశయాలు, నిర్ణయాలను ప్రకటించారు.అర్హులైన వారి జాబితాను ఎంపీడీఓ చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హరియా నాయక్‌తో పాటు ఎంఈఓ ఉషారాణి ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

# సంపన్నులకే సంక్షేమ పథకాలు

- అర్హులకు అందని సంక్షేమ పథకాలు
అధికారుల అలసత్వమా, పేదోడిపై కక్ష్య సాధింపు చర్య..
- క్షేత్రస్థాయిలో కరువైన పర్యవేక్షణ
- గ్రామాల్లో అధికార పార్టీ నాయకులకు చుక్కెదురు


వంగూరు మండలం కోనేటిపూర్ గ్రామంలో అధికారులను, అధికార పార్టీ నాయకులను ప్రశ్నిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసి సంక్షేమ పథకాలను అందించి అభివృద్ధి పరచాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటే క్షేత్రస్థాయిలో మాత్రం ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తూ అధికార యంత్రాంగం సంపన్నులకే సంక్షేమ పథకాలు వర్తించేలా వారం రోజులు నిర్వహించిన సర్వేలో అర్హులుగా గుర్తించిన వైనం చోటు చేసుకుంది. మంగళవారం వంగూరు మండలంలో గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద సాగు భూమి లేని ప్రజలకు ఉపాధి హామీ జాబ్ కార్డు ఉంటే 20 రోజులు ఆ పథకంలో పని చేసిన వ్యక్తి కుటుంబాన్ని అర్హులుగా గుర్తించాల్సిన అధికారులు సాగు భూమి, వ్యాపారాలు ఉన్న వ్యక్తి కుటుంబాన్ని అర్హులుగా గుర్తించి గ్రామసభలలో వారి పేర్లను పలకడం శోచనీయంగా మారుతుంది.ఇందిరమ్మ రాజ్యం అంటే అనాడు వైయస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలో నిలవడానికి గూడు లేని వ్యక్తులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను అందించారని, అదేబాటలో నడిచి పేదోడి గృహకల్పన నెరవేర్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు అధికారులు నిర్వహించిన సర్వే మొట్టికాయలు తెచ్చిందని చెప్పుకోవచ్చు.బడా వ్యాపారస్తులకు సంపన్నులకు భూస్వాములకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినట్లు వారు నిర్వహించిన గ్రామసభలలో అధికారులు వెల్లడించడంతో అర్హులైన లబ్ధిదారులు మేము అర్హులం కాదాఅని అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేషన్ కార్డు మంజూరులో ఇటీవల జరిగిన సర్వేలో రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్న అర్హులకు కార్డు మంజూరు కాకుండా సంపన్నులకు, బడా వ్యాపారులకు మంజూరు కావడంతో పేదోడి గోసా పట్టించుకునే నాధుడే కరువయ్యాడా అని వాపోతున్నారు. అర్హులు రైతు భరోసా పథకం కింద ఎకరాకు 12000 రూపాయలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యానికి సన్న చిన్న కారు రైతుకు కాకుండా భూస్వాముల పేర్లు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంపన్నులకే సంక్షేమ పథకాలు వర్తించేలా చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారున్నారు. అధికారుల అలసత్వం కారణంగా గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వే వలన నిజమైన లబ్ధిదారులనుగుర్తించకపోగా తమకు అనుకూలమైన భూస్వాముల, వ్యాపారస్తుల పేర్లను నమోదు చేయడంతో నేడు అధికారుల పనితీరు పట్ల అర్హులకు అన్యాయం జరిగి సంపన్నులకు న్యాయంజరగడంతో గ్రామాలలో ప్రజలుఅడిగే ప్రశ్నలకు కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలియకుండానే అధికారయంత్రాంగం తమఇష్టాను సారంగా అర్హులకు కాకుండా భూస్వాములకు, పెత్తందారులకు మంజూరు చేయడం నిజమైన లబ్ధిదారులకడుపు కొట్టారని ఆందోళన చెందుతూ గ్రామ స్థాయి నాయకులతో మాట మాట పెంచుకుంటున్నారు.ఇలా అయితే నమ్మినకార్యకర్తకు న్యాయం చేయకపోవ డంతో రానున్న ఎన్నికల సమయంలో గ్రామాల్లో పర్యటించే అధికార పార్టీ నాయకులకు చేదు అనుభవం ఎదురు కాక తప్పదన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్ జనవరి 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్ రావుల మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ యొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాలప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ వర్క్ షాప్ ద్వారా ఆర్థికపరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మనీ మేనేజ్మెంట్ గురించి కూడా తెలియజేశారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపిఎంఎస్, భాష నాయక్, అరుణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎల్డిఎం సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీఎం ని ఎలా వినియోగించుకోవాలి ఉద్గం పోర్టల్ గురించికూడా తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ శశికళ మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పీఎంఎస్బివై, పిఎంజెజెబివై, మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివుడు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు


ఉప్పరి పల్లిలో ప్రజాపాలన గ్రామసభ

**ఉప్పునుంతల, జనవరి21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ఇటీవల నిర్వహించిన సర్వేలో ఎంపికైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా చదివి వినిపించేందుకు మండలంలో 4 టీంలుగా ఏర్పాటు చేసి ఎంపిడిఓ మోహన్‌లాల్, తహసీల్దార్ ప్రమీల, మండల పంచాయతీ అధికారి నారాయణ, మండల వ్యవసాయ అధికారి రమేష్‌లు టీం లీడర్లుగా పనిచేశారు.మండలంలోని ఉప్పునుంతల,వెల్టూర్, కొరటికల్, మర్రి పల్లి, ఉప్పరిపల్లి, రాయిచేడ్, పిరట్వాన్ పల్లి, జప్తి సదగోడు గ్రామాలలో ప్రజాపాలనగ్రామసభలు నిర్వహించారు. నాలుగు పథకాలపై నిర్వహించిన సర్వే ముసాయిదా జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. అర్హులైన వారి పేర్లు, అనర్హులైన పేర్లు ఉంటే అభ్యంతరాలు వ్యక్తం చేయాలని గ్రామసభలకు నియమించిన అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలో అధికారులు పలు సూచనలు, సలహాలు అందించారు. నిరంతర ప్రక్రియ అనిఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్‌కార్డుల కోసం గత ప్రజాపాలన కార్యక్రమంలో పెట్టుకున్న అర్జీలను, మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించడం జరుగుతుందని ఇంకా మిగిలిన వారు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా అర్జీలను పెట్టుకోవచ్చని వివరించారు. ఈ గ్రామ సభలకు మాజీ జడ్పీటిసి అనంత ప్రతాపరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, మాజీ సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.టీం లీడర్లుగా ఎంపీడీఓ మోహన్‌లాల్, తహసీల్దార్ ప్రమీల, మండల పంచాయతీ అధికారి నారాయణ, మండల వ్యవసాయ అధికారి రమేష్, గ్రామసభల నిర్వాణ అధికారులు ఉప తహసీల్దార్ కేశవ్,మండల పంచాయతీ, హౌసింగ్ ఏఈ రాజ వర్ధన్ రెడ్డి, మిషన్ భగీరథ సాయి కృష్ణ, ఆర్ఐ సుజాత, రెవెన్యూ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బలరాం నాయక్ , పిఆర్ఐ మహేష్, ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ కురుమరెడ్డి, ఉమాపతి చారి,సింగోటం, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేద్దాం

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గోనిపాటి కళ్యాణ్ మాదిగ**


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**నారాయణ పేట్ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనే డిమాండ్‌తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలన్నారు. దామరగిద్ద మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గోనిపాటి కళ్యాణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకత్వం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఫిబ్రవరి 7తారీఖున హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకొని మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. నూతన మండల కమిటీ ఎన్నిక : ఎమ్మార్పీఎస్ దామరగిద్ద మండల అధ్యక్షులు బొంబాయి రాములు మాదిగ. ఎమ్మార్పీఎస్ దామరగిద్ద మండల అధికార ప్రతినిధి బర్ల ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఉడ్మల్ గిద్ద అశోక్ మాదిగ, వెంకటరమణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాలేల నరేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి లాలప్ప మాదిగ, మహాదేవప్ప మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి పందుల గోపాల్ మాదిగ, మండల సహ కోశాధికారి రాములు మాదిగ, మండల ప్రచార కార్యదర్శి జి కే.వెంకటయ్యమాదిగ, మండల కార్యవర్గసభ్యులు ఆకుల వెంకటప్పమాదిగ,బలముల రాజు మాదిగ, శరత్ చంద్ర మాదిగ, కొన్న మూల నరసింహులు మాదిగ, ఎన్పుల రాజు మాదిగ, బోర్ గోవిందమాదిగ,బోరంకయ్య మాదిగ, వై.లక్ష్మణ్ మాదిగ, ఏర్పుల మోహన్ మాదిగ.తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గోనిపాటి కళ్యాణ్ మాదిగ, దామరగిద్ద మండలం మాజీ జెడ్పిటిసి రవీంద్రనాథ్ మాదిగ, మాజీ ఎంపీపీ బక్క నరసప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్‌నాయకులు బర్ల ఆనంద్ మాదిగ, దామరగిద్ద టౌన్ అధ్యక్షులుఈదేప్ప మాదిగ, వెంకటయ్య మాదిగ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష

**ఎస్ఐ వెంకట్‌రెడ్డి**

**ఉప్పునుంతల, జనవరి 21 ప్రభాతవార్త :** ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష పడినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. వంగూరు మండలం నిజాంబాద్ గ్రామానికి చెందిన ఎదమోని తిరుపతయ్య, కల్వకుర్తి మండలం యంగం పల్లి గ్రామానికి చెందిన బండ్ల ఆంజనేయులు, వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గున్న రమణారెడ్డి డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి మంగళవారం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ముగ్గురు వ్యక్తులకు రెండు రోజులపాటు జైలు శిక్ష జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో పోలీసులు ముగ్గురిని కల్వకుర్తి సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై జి.వెంకట్ రెడ్డి తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

**వనపర్తి టౌన్ జనవరి 21 ప్రభాతవార్త:** జనవరి 26న జిల్లాలోనిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.గణతంత్ర వేడుకలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగాఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు బాధ్యతలను అప్పగించారు. గణతంత్ర దినోత్సవం రోజున బందోబస్తు,ఫ్లాగ్ మార్చ్, ఓపెన్టాప్ జీప్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖకు అప్పగించారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ప్రోటోకాల్, ముఖ్య అతిథులకు ఆహ్వానం ఆర్డిఓకు అప్పగించారు.భారీకేడింగ్, స్టాల్స్,డయాస్ ఏర్పాట్లను రోడ్లుభవనాలశాఖకు అప్పగించారు.వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను శకటాల ప్రదర్శన ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాట్లు సూచించారు.ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్‌గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీవీరారెడ్డి, జెడ్పిసీఈఓ యాదయ్య, ఏమో భానుప్రకాష్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డిఆర్‌డిఓ ఉమాదేవి,ఇతర ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**రాజాపూర్ జనవరి 21 ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రాజాపూర్ పోలీసులు మండల కేంద్రంలో అవగాహనకార్యక్రమం నిర్వహించారు. మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో సైబర్ నేరాలపై పిరమిడ్ మోసాలు మనీ సర్క్యులేషన్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజలు తెలియని నెంబర్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్ మోసపూరితమని తెలియని వ్యక్తులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని ఎలాంటి అనుమానం వచ్చినా పోలీసులకు సమాచారం అందించాలని తెలియని వ్యక్తులు లాభదాయమని మభ్యపెట్టే వాటిపైఎలాంటి ఆర్థిక పెట్టుబడులు పెట్టకూడదని అసలు తెలియని వ్యక్తులు చెప్పే మోసపూరిత మాటలు కూడా నమ్మకూడదని సైబర్ నేరాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మీయ అభినందన సన్మాన సభ

**వనపర్తి క్రైమ్ జనవరి 21 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పీజీ మెడికల్ ఆల్ ఇండియా కౌన్సిలింగ్‌లో సంగారెడ్డి పీజీ మెడికల్ కాలేజీలో జనరల్ మెడిసిన్ (ఎండి )విభాగంలో సీటు సాధించిన వనపర్తి జిల్లా పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ గంధం మధు చందన గంధం భాస్కర్ ను మిత్రబృందం చే ఘనంగా సన్మానంచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు సన్మాన సభలో గంధంనాగరాజు జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అధ్యక్షతన, కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న గద్వాల కృష్ణఎంఈఎఫ్,జాతియ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, డాక్టర్ గంధం మధుచందన ను ఈ స్థాయి వరకు చదివించిన ఆమె తల్లిదండ్రులు గంధంభాస్కర్ ఆయన సతీమణి, గంధం బాలీశ్వరమ్మలు అభినందనీయులని, ఆడపిల్ల చదువు ద్వారానే ప్రపంచానికి వెలుగు చేకూరుతుందని విశ్వసించిన వారిలో ఈకుటుంబం ఉండడం అభినందనీయమన్నారు. డాక్టరు మధు,చందనతన పీజీ జనరల్ మెడిసిన్ విజయవంతంగా పూర్తి చేసుకొని దళిత, వెనక బడిన జాతులకు ఉచిత సేవలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో గంధం ప్రభాకర్, గంధం పరంజ్యోతి, గంధంరత్నయ్య,ధ్యారా పోగు గట్టయ్య, గంధం రంగస్వామి, గోర్ల క్రాంతి కుమార్, ఎల్.ఐ.సి భీమయ్య పాల్గొన్నారు.

## గ్రామసభల పేరుతో స్థానిక ఎన్నికలకు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం

**వనపర్తి క్రైమ్ జనవరి21 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జాబితా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసాల లబ్ధిదారుల ప్రకటన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుండి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు, వార్డు సభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాలను తలపించే విధంగా ఉన్నాయని ఎక్కడ కూడా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధిజిల్లా మీడియాఇన్చార్జి పెద్దిరాజు తీవ్రంగా విమర్శించారు. వనపర్తి మండలంలోని చిట్యాల మేజర్ గ్రామపంచాయతీగా ఉందని 2,743 ఓటర్లు 4,000 పైచిలుకు జనాభా కలిగిన గ్రామంలో కేవలం 24రేషన్ కార్డులను సివిల్ సప్లై,రెవెన్యూ విభాగంఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరిగిందని తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డులకై వందలాది కుటుంబాలు నిరీక్షణ చేస్తున్నారని, రైతు కూలీలకు 15వేలు ఆత్మీయ భరోసానిస్తానన్న కాంగ్రెస్ పార్టీ షరతుల పేరుతో 747ఉపాధి హామీ జాబ్ కార్డులు కలిగి ఉంటే కేవలం 44 మందిని అర్హులుగాగుర్తించారని ఇందిరమ్మ ఇళ్లకు ప్రజా పాలన సందర్భంగా862 మంది దరఖాస్తు చేసుకుంటే వాటిలో కేవలం 64మంది తమకు నచ్చిన వారిని ఎంపిక చేశారని నాలుగు పథకాలకు పూర్తి జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తే మొదటి విడత రెండో విడత, మూడో విడత, అని సమాధానం దాటవేస్తున్నారని గ్రామ సభలలో మహిళలు రైతులు మహాలక్ష్మి పథకంలో 2,500 కల్యాణ లక్ష్మి పథకంలో తులంబంగారం వృద్ధులకు 4,000 రూపాయలు. ఆసరా పెన్షన్‌పై నిలదీస్తున్నారని ఏ గ్రామంలో కూడా వంద శాతం రుణమాఫీ కాలేదని ఆరు గ్యారెంటీ ల మాటున 421 అబద్ధపు హామీలకు ఎగిరెగిరి కాంగ్రెస్ ఓట్లు వేసిన ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో వెంటపడి తరుముతారని కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని చెప్పారు.

## జనసంద్రంతో ప్రారంభమైన గ్రామసభలు

**పెబ్బేరు జనవరి 21 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం లో ప్రజా పాలన గ్రామసభలు 10 గ్రామ పంచాయతీలలో నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శిలు, అగ్రికల్చర్లు బృందంతో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలతో రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు నాలుగు స్కీములను ఈ గ్రామ సభలో తీర్మానం చేసి అర్యులకు ప్రారంభించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. రేషన్ కార్డులో ఇంతకు ముందుకు పేర్లు నమోదు చేసుకున్న వాళ్లు ఇప్పుడు వాళ్లకు రేషన్ కార్డు మంజూరు అయిందని అందులో కూడా పేర్లు రాని వాళ్ళు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపిడిఓ ,ఎమ్మార్వో గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. రంగాపురంలో మండల ప్రత్యేక అధికారి ప్రమోదిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హాజరయ్యారని, అయ్యవారిపల్లి లో తహశీల్దార్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు, బునియాద్ పూర్ లో ఎంపీడీఓ రవీంద్ర, కంచరాపల్లిలో ఎంపీఓ రోజా, గుమ్మడంలో ఏఈ దేవన్న, కొత్త సుగురు గ్రామంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మికాంత్, మంగళవారం రైనా గ్రామసభలలో ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి డిపార్ట్మెంట్లు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళకే కాదు..బీద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజల సొమ్ము ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా అందుతుందని గుర్తు చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో 2073 మంది దరఖాస్తు చేసుకున్నారు.అందులో 397మందికి మొదటి విడతగా రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొంటూ మున్సిపాలిటీలో కావలసిన రోడ్లు మంజూరు చేసి నిర్మించామని, భవిష్యత్‌లో కూడా అవసరం ఉన్న చోట మరిన్ని రోడ్లు వేస్తమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు మున్సిపాలిటీలో 1031 ఇండ్ల స్థలాలు ఉన్నవారు ధరఖాస్తు చేసుకున్నారని,అలాగే 1592ఇంటి జాగలేనివేరు కూడా దరఖాస్తు చేసుకున్నారనీ పేర్కొన్నారు. అదే విధంగా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమానికి హజరై ప్రభుత్వం అందించే 4 పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులైన లబ్దిదారులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.అంతకు ముందు అర్హులైన లబ్దిదారుల నుంచి ఎమ్మెల్యే ధరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం,ఆర్డీఒ శ్రీను,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, వార్డు కౌన్సిలర్ బాలు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి, షాన్‌వాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి,జిల్లెల రాములు, సంతు యాదవ్, రవీందర్, రమాకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ హయంలోనే మైలారం మైనింగ్ అనుమతులు

**-అసంబద్ధ ఆరోపణలు చేస్తే సహించేది లేదు : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం మైలారం మైనింగ్‌కు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా మైనింగ్ అనుమతుల విషయంలో వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే సహిం చేది లేదన్నారు. మైనింగ్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అలాగే ఇసుక అక్రమ రవాణా విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనన్నారు. గత ప్రభుత్వ హాయంలో అక్రమంగా ఇసుక దోపిడీ చేసి రూ.వందల కోట్లు సంపాదించుకున్న మాజీ ఎమ్మెల్యే తనను ఇసుక అక్రమ రవాణా చేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే గువ్వలబాలరాజుకు మతిభ్రమించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు.గత ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థలను చేతిలో పెట్టుకొని ఇష్టాను సారంగా అక్రమకేసులతో నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. మాజీ మంత్రి మహేంద్రనాథ్‌ను ఆదర్శంగా తీసుకొని అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో అచ్చంపేట నల్లమల్ల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యేకు లేదన్నారు. తాను అక్రమ సంపాదన, ల్యాండ్ గ్రాఫింగ్ వంటివి ఎక్కడ చేయలేదని,చేసినట్టు నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. నియోజ కవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్యేను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇప్పుడిప్పుడే అచ్చంపేట ప్రజలు స్వేచ్ఛ వాయువులు స్వతంత్రంగా జీవిస్తున్నారని అన్నారు. ఆలయాల పేరుతో రాజకీయం, విద్వే షాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను 24 గంటలు పని చేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మండల మరియు పట్టణ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరు ముందుగా తన దృష్టికి తీసుకువస్తే ఎక్కడ మెరుగైన సేవలు అందుతాయో వాటి వివరాలను తెలపడంతో పాటు మెరుగైన వైద్యం అందే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందేందుకు నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని కానీ వైద్యులుగా తనకు రోగుల బాధలు తెలుసుకాబట్టి ప్రాధాన్యక్రమంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేయించడం జరుగుతుందని ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగే వరకూ తాను పని చేస్తానన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని రకాలుగా తీర్చిదిద్దడంతో పాటు ప్రతి ఒక్కరికి వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ కోటయ్య, కౌన్సిలర్లు జక్కా రాజ్‌కుమార్‌రెడ్డి, సునేంద్ర, నిజాముద్దీన్, అచ్యుతారెడ్డి బాదం నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమన్వయంతో గ్రామసభలు

**తెలకపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన గ్రామాలలో గ్రామసభలను ప్రజల అధికారుల సమన్వయంతో నిర్వహిస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభ లో వారు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు మండలంలోని అన్ని గ్రామాలలోషెడ్యూల్ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మొదలగు నాలుగు పథకాలకు సంబంధించిన సంక్షేమాలను గ్రామ సభలో ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు తోపాటు డిటి లక్ష్మణ్, ఏఈఈ మల్లేష్, ఏపీవో మల్లేష్, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు

**లింగాల, జనవరి 21 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో నాటుసారా తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించినట్లు తెల్కపల్లి ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ రమణయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని శాయిన్ పేట జీలుగుపల్లి, లింగాల, రంగాపూర్ గ్రామాల్లోని నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి 200 లీటర్ల బెల్లం పానకం పారబోసి, 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శాయిన్ పేట గ్రామానికి చెందిన ఆంగోతు లక్ష్మి,శ్రీరంగపూర్ గ్రామానికి చెందిన చెంచు రాములు, లింగాల గ్రామానికి చెందిన అంబి లక్ష్మమ్మ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ బాలకృష్ణ రెడ్డి, డీటీఫ్ సి ఐ రాజ్యలక్ష్మి, సి జనార్దన్, చిన్నరాములు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

**నారాయణపేట టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్,లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, జిల్లా బీజెవైఎం ప్రెసిడెంట్ భరత్ కుమార్, పెద్దజెట్రం ఎంపీటీసీ కిరణ్ కుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కమిటీ మెంబర్ మహబూబ్ అలీ, మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి, ఆశప్ప చేతుల మీదుగా వి. శివకుమార్ తండ్రి లక్ష్మప్ప పెద్దజెట్రం గ్రామం మంజూరైన రూ. 39000 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇవ్వడం జరిగింది.

## హామీలు ఇచ్చాము మాట నిలబెట్టుకుంటాం : ఎమ్మెల్యే

**అడ్డాకుల, జనవరి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు మంగళవారం నాడు కందూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ. 7లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన, గత ప్రభుత్వ విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ గత ప్రభుత్వం చేసినఅప్పులకు మిత్తిలు కట్టుకుంటూ.ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు, అందులో భాగంగా అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రూ. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు నెరవేర్చామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, తెలిపారు, 26 రిపబ్లిక్ డే నాడు ఎకరానికి రూ. 6 వేల చొప్పున రైతు భరోసా వేస్తామని తెలియజేశారు, జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందన్నారు, ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం కందూరు గ్రామంలో గ్రామ మెయిన్ రోడ్డు నుండి పోచమ్మ గుడి వరకు సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించి అదేవిధంగా రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద 24 గంటల కరెంటు కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫారం ప్రారంభించి కేఎల్ఐ కాలవ నుండి రామయ్య చెరువుకు సాగునీరు చేరుకున్న సందర్భంగా గంగా జలాలకు పూజా కార్యక్రమం నిర్వహించి తదనంతరం కందూరు గ్రామం నుండి వద్దేపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో శ్రీనివాసులు మండల వ్యవసాయ అధికారి జిల్లా స్పెషల్ అధికారి సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కె.నాగిరెడ్డి, జిల్లా డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి,నాయకులు కారెడ్డి దేవేందర్ రెడ్డి, బుచ్చన్న గౌడ్, శరత్ కుమార్‌రెడ్డి, దశరథ రెడ్డి, బాలరాజ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**లబ్దిదారులు అర్హుల జాబితాలో లేకుంటే ప్రజాపాలన గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చు : జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**దేవరకద్ర, మూసాపేట, జనవరి 21 ప్రభాతవార్త:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మంగళవారం దేవరకద్ర మండలం లక్ష్మిపల్లి,మూసా పేట మండలం చక్రాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులనుగుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను,సాగు యోగ్యం కాని భూములను గుర్తించినట్లు తెలిపారు.సాగు యోగ్యమైన భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 12 వేల చొప్పున రెండువిడతలుగా విడతకు రూ.6000ల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. సాగుకు అనువుగా లేని భూములను సాగు యోగ్యం కాని భూములుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ జాబితా ను లక్ష్మిపల్లి గ్రామ సభలో చదివి వినిపించారు. ఇటువంటి జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, అభ్యంతరాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు జాబితాలో లేనివారు ఆందోళన చెందవద్దని, గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా రూ. 12 వేల అందించడం జరుగుతుందన్నారు. మూసాపేట మండలం చక్రాపూర్ గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలోఇందిరమ్మ ఆత్మీయ భరోసా కిందభూమి లేని వ్యవసాయ కూలీల జాబితా చదివి వినిపించారు గ్రామస్తులు కొందరు ఇండ్లు ఉన్న వారి పేర్లు వచ్చాయని తెలుపగా గ్రామ సభలో అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించడంజరుగుతుందని అన్నారు ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023,24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20రోజులు పనిచేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు ఇందిరమ్మ ఆప్ ద్వారాసర్వే జరిపిజాబితా రూపొందించినట్లు తెలిపారు.ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించ బడిన వారివివరాలను గ్రామసభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు.ఈ గ్రామ సభలలో దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య, మూసాపేటతహసిల్దార్‌రాజు,స్థానిక అధికారులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గ్రామసభల నిర్వహణ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గూగుల్ మీట్ ద్వారా ఆర్డీవోలు, జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు, సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలనప్రక్రియ, గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ సభ నిర్వహించిన రిజల్యూషన్, రిజిస్టర్లు నమోదు చేయాలని సూచించారు. గ్రామ సభల ద్వారా వచ్చిన దరఖాస్తులనుప్రతిరోజు గ్రామసభద్వారా వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో డేటా ఎంట్రీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభ నిర్వహించే రోజు ముందస్తు సమాచారంగ్రామ ప్రజలకుతెలిసేలా చాటింపు వేయించాలని వివరించారు. గ్రామసభలో అర్హులజాబితాను చదివి వినిపించాలని తెలియజేశారు. గ్రామ/ వార్డు సభల, ద్వారా వచ్చే ఎలాంటి సందేహాలు అయినా తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ఎలాంటి అపోహాలకు సందేహాలకు తావివ్వకుండా అధికారులు క్షుణ్ణంగా ప్రజలకు వివరించాలని తెలియజేశారు.

# నిరుపేదలకు న్యాయం

**పార్టీలు కాదు అర్హతలు చూసి జాబితా**

**మంజూరులో ఎక్కడా అవినీతి జరగదు: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**రాజాపూర్ జనవరి 21, ప్రభాతవార్త:** రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లమంజూరులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలను కాకుండా, ప్రజల పరిస్థితులను చూసి నిర్ణయం తీసుకోవాలని అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచించారు. మంగళవారం రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డి గూడ, కుతినేపల్లి, బోడగుట్ట తండా, చెన్నవెల్లి, గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఇదివరకు వచ్చిన జాబితాల్లో పేర్లు ఉన్నవారికి మాత్రమే ఇళ్లు, రేషన్ కార్డులు వస్తాయని కొంత మంది చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని అర్హత ఉండి కూడా ఇళ్లు,రేషన్ కార్డులు రానివారి పేర్లను జాబితాలో చేర్చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని చెప్పారు. అధికారులు రూపొందించిన జాబితాల్లో తమ పేర్లు లేవని ఎవరూ బాధ పడాల్సిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరి పేర్లను గ్రామ సభ ద్వారా జాబితాలోకి చేర్చిన తర్వాత గ్రామసభ ఆమోదంతో ఆ జాబితాలను జిల్లా కలెక్టర్‌కు, ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభ ఆమోదించిన జాబితాలను పంచాయితీ కార్యాలయాలలో అందుబాటులో పెడతామన్నారు. గ్రామ సభ జరిగిన సమయంలో అర్హత కలిగిన గ్రామస్తులు ఎవరైనా దూర ప్రాంతాలకు వెళ్లి హాజరు కాని వారి పేర్లను కూడా జాబితాలో వచ్చేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చూసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో బూటకపు జాబితాలను తీసుకొచ్చి వాటిని చూపించి ఓట్లు వేయమని అడిగేవారని, ఎన్నికల తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కేవారని విమర్శించారు. తమ ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తోందన్నారు. ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరులో పార్టీలను చూడకూడదని, కేవలం పేదరికాన్ని మాత్రమే చూడాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి ఇళ్ల పరిస్థితులను పరిశీలించి అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఇళ్లు కూలిపోయిన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాత రేకుల ఇళ్లలో ఉన్న వారికి మంజూరు చేయాలని ఆయన సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదివేలు ఇస్తే మీ పేరురాస్తామనే పరిస్థితి ఉండేదని,ఇప్పుడు అలా జరగదన్నారు. ఎక్కడైనా అవినీతి జరిగిందని తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరికి కూడా ఒక్క రుపాయి కూడా ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేసారు.అధికారులు కూడానిబంధనలను మాత్రమే చూడకుండా గ్రామాలలో ఉండే ప్రజల పరిస్థితులను చూసి నిర్ణయాలు తీసుకోవాలని, నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు వచ్చేలా చూడాలన్నారు. గ్రామస్తులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా అధికారులకు సహకరించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**- వెల్దండ ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ**

**వెల్దండ, జనవరి 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డులను గ్రామస్థాయి పరిశీలన ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని వెల్దండ మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొట్ర,తిమ్మినోనిపల్లి, బొల్లంపల్లి, బండోనిపల్లి, పోచమ్మ గడ్డ తండా, ఉప్పల గట్టు తండా, అజిలాపూర్, కుందారం తండా గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల మంజూరుపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వ్యవసాయ ఆమోదయోగ్యం కానీ భూముల లిస్టును వ్యవసాయ అధికారులు చదివి వినిపించారు. వ్యవసాయ ఆమోదయోగ్యం కానీ భూములను రైతు భరోసా నుండి మినహాయిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించి గ్రామస్తుల ఆమోదం మేరకు తీర్మానం చేశారు. అలాగే ప్రజా పాలనలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సభలో చదివి వినిపించారు. రేషన్ కార్డు మంజూరులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

**ప్రజా పాలనలో నమోదు కాని దరఖాస్తులపై అధికారులను నిలదీసిన గ్రామస్తులు**

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న దాదాపు 200 పైగా కుటుంబాల వారు దరఖాస్తులను సంబంధించిన అధికారులు ఆన్లైన్లో నమోదు చేయకపోవడం వల్ల మాకు సంక్షేమ పథకాలు అందడం లేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఈ కార్య క్రమంలో తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఆర్ఐ విజయలక్ష్మి, శంకర్, ఈజీఎస్ ఏపీవో ఈశ్వర్ జి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్, గ్రామ కార్యదర్శి భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య,గ్రామ నాయకులు జూలూరు బాలస్వామి, పొనుగోటి రవీందర్ రావు, కదారి శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్, ప్రశంస పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వలన మానసిక ఉల్లాసం అలాగే ఆరోగ్యంగా ఉంటారని మోడల్ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద శెర్వాణి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం మై భారత్ జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీకళాశాలలో ఘనంగా నిర్వహించారు. పట్ట ణంలోని పలు కళాశాలలకు చెందిన బాలురు, బాలికలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కోట నాయక్ పాల్గొని క్రీడాకారులను పరిచయంచేసుకొని క్రీడా పోటీలనుప్రారంభించి క్రీడాకారులకు పలు సూచనలు అందించారు. అలాగే క్రీడల్లో పాల్గొనడం వలన కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంపై వివరణ కల్పించారు. అనంతరం క్రీడల్లో విజేతలతో సమావేశం నిర్వహించి కళాశాల ప్రిన్సిపాల్ శెర్వాణి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని, క్రీడల వల్ల దేహ శరీర ధార్యడంతో పాటు స్నేహబంధం ఏర్పడుతుందన్నారు. క్రీడారంగాల్లో రాణించి ఉద్యోగాలు కూడా సాధించ వచ్చునన్నారు. అనంతరం విజేతలకుస్పోర్ట్స్ కిట్స్, ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, సేవా బృందం సభ్యులు ,కళాశాల లెక్చరర్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు

**వెల్దండ, జనవరి 21 ప్రభాతవార్త:** వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో 26 జనవరి గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన పాఠశాల స్థాయి మండల కబడ్డీ పోటీలను క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్షులు వై.కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంఈఒ చంద్రుడితో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను ప్రారంభించారు.వివిధ పాఠశాలలకుచెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతి సీనియర్ బాలికల్లో కేజీబీవీ సీనియర్‌బాలుర ఏకలవ్యమొదటి బహుమతి, సీనియర్ సెకండ్‌బహుమతి జెడ్పిహెచ్ఎస్ వెల్దండ, జూని యర్స్ బాలికలు కేజీబీవీ మొదటి బహుమతి, జూనియర్ విభాగంలో మోడల్ బాయ్స్‌మొదటి బహుమతి,రెండవ బహుమతి జెడ్పిహెచ్ఎస్ బాయ్స్‌వెల్దండ విజేతలుగానిలిచారు. పోటీల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు క్లబ్ అధ్యక్షులు వై.కృష్ణారెడ్డి, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్‌తో కలిసిమాజీ సర్పంచ్‌యెన్నం భూపతిరెడ్డి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందించారు.ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయిన వారు కుంగిపోకుండా మరింత తర్ఫీద్ పొంది క్రీడల్లో రాణించాలని క్రీడాకారులకు సూచించారు క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శరీర దేహదా రుధ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎం రవీందర్, క్లబ్ సభ్యులు వై విజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాస్‌రెడ్డి, క్రీడాకార్యదర్శి అమర్నాథ్ యాదవ్, వెంకటరమణారెడ్డి, పూరి వజ్రాలింగం, వివిధ పాఠశాలలకుచెందిన పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులను గుర్తించేందుకే గ్రామ సభ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 21 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులలో అర్హుల గుర్తింపు కోసమే ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తోందని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని 1,2,3 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల అర్హుల గుర్తింపు కోసం గ్రామ సభలను నిర్వహించారు. ఒకటో వార్డు పరిధిలోని జూబ్లీనగర్‌లో కౌన్సిలర్ భైరమోని గౌరీశంకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఛైర్మన్ మాట్లాడుతూఅర్హులెవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు.అలాగే అనర్హులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమేష్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది గ్రామ సభలా లేక కాంగ్రెస్ సభలా?!

**కృష్ణ, జనవరి21 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా కార్యక్రమలపై క్రిష్ణ మండలంలోని చేగుంట, మాగనూర్ మండలంలోని మందిపల్లి లో నిర్వహించిన గ్రామ సభల్లో వేదిక పై ఎమ్మెల్యే, అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కూడా కూర్చొని ప్రోటోకాల్‌కు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని తలపించే విధంగా అధికారులు నడుచుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు అధికార దర్పాన్ని వీడి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి ఈ పథకాలు వారింపచేసెలా ప్రభుత్వం పైఒత్తిడి చేసి మీచిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. అధికారులు ఇలాంటి తప్పిదాలు చేయకుండా చూడాలని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**కృష్ణ, జనవరి21 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని మక్తల్ శాసన సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చేగుంట గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కి హాజరై ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అందులో భాగంగా నాలుగు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులో పథకాలను మొదటి విడతగా పారదర్శకంగాగ్రామసభల్లోనే ఎంపిక జరుగుతుందని అన్నారు. పేర్లు రానివారు దిగులు చెందవలసిన అవసరం లేదని రెండో విడతల్లో మరికొందరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందేదాకా కృషి చేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలప్రభుత్వమని ఈ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మండలంలోని గుడెబల్లూర్,ఖాన్ దొడ్డి, గురజాల గ్రామంలో నాలుగు పథకాలకి అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు ఆయా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ బి వెంకటేష్, ఎంపీడీవో జానయ్య, ఏవో సుదర్శన్‌గౌడ్, పిఆర్ఏఈ మారుతి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు న్యాయం జరగాలి

**ఇటిక్యాల, జనవరి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో గల మంగలి ఆంజనేయులు రైల్వే స్టేషన్ పక్కన డబ్బా ఏర్పాటు చేసుకొని కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా అకారణంగా డబ్బాను పెట్రోల్ పోసి కాల్చడం జరిగిందని ఇదే విషయమై పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లుఇలాంటి ఘటనను బాధితుడు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఖండించారు. నష్టపోయిన బాధితున్ని ఆదుకునేందుకు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ముందుకు రావాలనిఇలాంటి ఘటనలు జరగకుండా బాధితులకు అండగా ఉండేందుకు సంఘ నాయకులు కలిసి రావాలని సంఘం నాయకులు కోరారు.

## అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**మక్తల్, జనవరి 21 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీలో అర్హులకు అన్యాయం జరిగితే ఏమాత్రం సహించేది లేదని మాజీ ఎంపీటీసీ జి. బలరాంరెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని నిరుపేదలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పినప్రభుత్వంఇప్పుడు అనర్హులకు ఆర్థిక సహాయం అందిస్తుండడం విడ్డూరం అన్నారు. భూమి కలిగిన వారి పేర్లు సైతం జాబితాలో ఉన్నప్పటికీ భూమిలేని నిరుపే దల పేర్లు జాబితాలో లేకపోవడం దుర్మార్గమన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలకు లబ్ధిచేకూరేలాఅధికారులు జాబితాలనురూపొందించడం సరికాదన్నారు. అన్ని గ్రామాల్లోనూ లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగాచేపట్టి అర్హులకున్యాయం చేయాలన్నారు. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**బిజినేపల్లి జనవరి 21 ప్రభాతవార్త:** పాలెం ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం. బస్సు ఎక్కేందుకు లతీఫ్(70) బస్టాండ్‌లో వచ్చాడు. హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ వస్తున్న ఆర్టీసీ బస్సు పాలెం బస్టాండ్‌లోకి వచ్చే క్రమంలో బస్సు ఢీకొని లతీఫ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి ప్రయాణికులు వెంటనే 108కి సమాచారం ఇచ్చిపైలట్ వెంకటయ్య ఈఎంటి వరక్ష్మిల సహకారంతో ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లతీఫ్ మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు.